# విధేయతకు సముచిత స్థానం..

- డాక్టర్ మెహబూబ్‌కు వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో అవకాశం..
- వైసీపీ వైద్య విభాగం అధ్యక్షుడిగా విశేష సేవలకు గుర్తింపు..
- విద్యావంతుడు, వివాదరహితుడిగా అందరి మన్ననలు..
- మూడు జిల్లాల జోనల్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించిన వైనం..
- అభినందనలు తెలియజేస్తున్న పార్టీ నేతలు, కార్యకర్తలు..



**(ఆంధ్రప్రభ, విజయవాడ):** అధినేతకు అభిమాని.. పార్టీకి విధేయుడు విజయవాడ నగరానికి చెందినడాక్టర్ మెహబూబ్ షేక్ వైయస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలక నేతగా ఉన్నారు. మూడు సార్లు వైఎస్సార్ సీపీ వైద్య విభాగం అధ్యక్షుడిగా, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల జోనల్ ఇన్ చార్జిగా విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అతనిని స్టేట్ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్‌లో స్థానం కల్పించారు. ఉన్నత విద్యావంతుడైన డాక్టర్ మెహబూబ్ షేక్ పార్టీ నాయకుల అందరితోనూ మంచి సంబంధాలు కొనసాగిస్తూ వివాదరహితునిగా పేరు పొందారు. పార్టీ తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను విజయవంతంగా నిర్వర్తిస్తూ వచ్చారు. వైద్య విభాగం ఉమ్మడి కృష్ణా జిల్లస అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఆరేళ్లపాటు క్రమం తప్పకుండా పార్టీ ఆఫీసులు ప్రతి వారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేద రోగులకు అవసరమైన పరీక్షలు ఉచితంగా చేయించడంతోపాటు మందులు ఉచితంగా అందించారు. కృష్ణా జిల్లాలోని 16 నియోజకవర్గాలలో అక్కడి నాయకుల సహకారంతో మెగా వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాల సమయంలో మెగా మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఆయా వైద్య శిబిరాలకు వచ్చిన గ్రహణం మొర్రితో బాధపడుతున్న పిల్లలను బెంగళూరుకు పంపి శస్త్రచికిత్స చికిత్సలు చేయించారు. ఇక 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకుడిగా పార్టీ అప్పగించిన బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ ఎన్నికల పరిశీలకుడిగానూ ఆయన సక్సెస్ ఫుల్ గా పని చేశారు. ఇలా పార్టీ ఏ బాధ్యత అప్పగించినా చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న డాక్టర్ మెహబూబ్ షేక్ సేవలను వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మెహబూబ్ షేక్ కు పలువురు పార్టీ నాయకులు, వైద్యులు అభినందనలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

మండవల్లి, అక్టోబర్ 3 **(ఆంధ్ర ప్రభ):** రొయ్యల చెరువు వద్ద కూలిపనికి వెళ్లి విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన మండవల్లిలో గురువారం వెలుగుచూసింది. చింతపాడు శివారు దెయ్యంపాడుకు చెందిన ఘంటసాల భాను (25) కూలీ పనులు చేస్తూ జీవిస్తుంటాడు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం రొయ్యల చెరువుపై ఫ్యాన్ రెక్కలు బిగించేందుకు పనికి వెళ్లాడు. అక్కడ విద్యుత్ షాక్ కి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా ప్రేమ వివాహం చేసుకున్న అతనికి నాలుగు నెలల బాలుడు ఉన్నాడు.

**ప్రకటన**

గుడివాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దస్తావేజు నెం.2561/1970రూ.గా రిజిస్టరు కాబడిన అనగా 07-10-1970వ తేదిన కొత్తూరి ఆంజనేయులు గారికి నిమ్మగడ్డ తిరుపలి సుందరమ్మ గారు విక్రయించిన క్రయ దస్తావేజును 29-09-2025వ తేదిన కొత్త మున్సిపల్ ఆఫీసు రోడ్డు నుండి సత్యనారాయణపురం ఉపదిష్ట సత్రం వీధి నుండి పెద్దకాలువ సెంటర్‌కు వెళ్ళే క్రమంలో పోగొట్టుకునియున్నాను. సదరు జరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల ఈ దిగువ చిరునామాదారుకు అందజేయడం గానీ, లేదా సదరు ఫోన్ నెంబరు ద్వారా సమాచారం యిచ్చినయెడల వారికి తగు పారితోషకం యివ్వబడును.

గుడివాడ,
ది.30-09-2025

కొత్తూరి లక్ష్మీనారాయణ,
S/o ఆంజనేయులు
డోర్ నెం:17/672ఏ
కె.టి.ఆర్ కాలేజ్ రోడ్,
పెదకాలువ సెంటర్, గుడివాడ.

**ఒరిజినల్ దస్తావేజులు పోయినవి**

కంకిపాడు మండలం గొడవర్రు గ్రామానికి చెందిన గుళ్ళపల్లి సూరిబాబు తండ్రి వీరాస్వామి గారి యొక్క వ్యవసాయ భూమికి సంబంధించిన 1809/1993 & 590/1993 నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజులు గొడవర్రు - కంకిపాడు మార్గం మధ్యలో పోయినవి. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

ఫోన్ నెం : 9440837353

**ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్**
APTUS
8బి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్‌పాక్, చెన్నై-600 010, ఫోన్ నెం.044-4565 0003

**స్వాధీనత ప్రకటన**

అనుబంధం IV (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలు **1. శ్రీమతి కర్లపూడి స్వరూప రాణి మరియు 2. శ్రీ కర్లపూడి పున్నయ్య వారికి డిమాండ్ నోటీసు తేది: 23-06-2025 జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు ఎల్ఏపీ - నిర్మాణ లోన్ ఖాతా నెం.TTNALI0034674 లో నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.8,00,120/- (ఎనిమిది లక్షల ఒక వంద ఇరవై రూపాయలు మాత్రమే)** తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరురూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **30వ రోజు సెప్టెంబర్, 2025న "లాంఛనప్రాయంగా స్వాధీనం"** చేసుకోవడం జరిగింది.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే **మొత్తం రూ.8,32,550/- (ఎనిమిది లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) 05.09.2025** నాటికి మరియు అపై వడ్డీ కొరకు **ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలదు.

హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్(8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకు రావడం జరుగుచున్నది.

**స్థిరాస్తి వివరణ**

దిగువ ఆస్తి యావత్తు: కృష్ణా జిల్లా - ఎస్ఆర్ఓ ఇబ్రహీంపట్నం - మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామం సర్వే నెం.633/2, డోర్ నెం.10-105, ఇందులో 193.6 చ.గ.లు లేదా 161.84 చ.మీ.ల విస్తీర్ణం సరిహద్దులు భూమి మరియు భవనం మరియు సదరు ఆస్తికి జతపర్చిన అన్ని ఇతర అనుబంధాలు. **సరిహద్దులు: ఉత్తరం:** సిరివెళ్ల బాబురావు ఆస్తి, **దక్షిణం:** సిరివెళ్ల రాఘవయ్య ఆస్తి, **తూర్పు:** పంచాయితీ బాజారు, **పడమర:** బత్తుల బదుసూధన్‌రావు యొక్క ఆస్తి.

తేది : 30-09-2025
ప్రదేశం: మోపిదేవి

సం/- అధీకృత అధికారి,
ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

# చోరీ కేసులో నలుగురు అరెస్టు



కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ చంద్రశేఖర్

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ):** బంగారు ఆభరణాల చోరీ కేసులో నలుగురు నిందితులను ఇబ్రహీంపట్నం క్రైం పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ ఎ.చంద్రశేఖర్ కేసు వివరాలను వెల్లడించారు. సికింద్రాబాద్ రాణిగంజ్ ప్రాంతానికి చెందిన బంగారం వ్యాపారి వికాస్ కుమార్ జైన్ గత నెల 29న సికింద్రాబాద్ నుంచి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో తణుకు వెళుతున్నాడు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పశ్చిమ ఇబ్రహీంపట్నం వద్దకు బస్సు వచ్చేసరికి తన నగల బ్యాగ్ కనిపించలేదు. దీంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం క్రైం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సంఘటన స్థలంలో సేకరించిన ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అనుమానితులు, పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేశారు. దర్యాప్తు బృందాలకు వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం సమాచారం మేరకు తూర్పుగోదావరి జిల్లా తల్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన అక్కాబత్తుల శ్రీను (35), గుంటూరు జిల్లా సీతానగరం, ఎనగంటి వారి పేటకు చెందిన బొట్టు వెంకటేష్ బట్టు వెంకటేష్ (27), డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామానికి చెందిన పాముల రాకేష్ అలియాస్ పాము (19), అదే గ్రామానికి చెందిన తల్లా కిషోర్ (30)లను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితులు చెడు వ్యసనాలకు బానిసలై డబ్బు కోసం చోరీలకు పాల్పడినట్లు తేలింది. సదరు నిందితులు ఏసీ స్లీపర్ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులను టార్గెట్ చేసుకొని వారి బ్యాగులను దొంగిలించినట్లు సీఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.23 లక్షల విలువైన 234 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఛేదనకు కృషి చేసిన క్రైం సిబ్బందిని సీఐ అభినందించారు. సమావేశంలో క్రైమ్ ఎస్సై ఎస్.శ్రీనివాస్, గుంటుపల్లి సెక్టార్ విజయలక్ష్మి, క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

**NIMRA COLLEGE OF ENGINEERING & TECHNOLOGY**
(UGC Autonomous and NAAC Accreditation)
(Minority Institution and Approved by AICTE, NAAC Accreditation & Affiliated to JNTUK)
Nimra Nagar, Jupudi, Ibrahimpatnam, Vijayawada, NTR Dt. 521456
Ph: 0866-2882010, 2881910, Fax: 2881852, Visit Us :www.nimracet.in

**ADMISSION NOTIFICATION- 2025-2026 FOR MANAGEMENT QUOTA/ UNDER "B" CATEGORY in B.TECH/M.TECH/MBA/MCA**

**I Year - B.Tech :-** CSE-18, CSE- Data Science- 09, CSE- AI&ML- 09. M.Tech- CSE-06, MBA-36 and MCA-36.

Applications can obtain from College Office/ website (www.nimracet.in) and submit the Filled in Applications for Admission into I **Year : B.Tech- CSE, CSE- Data Science, CSE- AI&ML. M.Tech - CSE, MBA and MCA** for the Academic Year 2025-26 to the undersigned along with Cash/ DD for Rs.200/- in favor of **NIMRA EDUCATIONAL SOCIETY** towards Cost of Application cum Registration on or before **06-10-2025. First Merit List: 07-10-2025 at 11.00 am.**

**SPOT ADMISSION NOTIFICATION – 2025-26 FOR LEFTOVER/ VACANT SEATS in II Year B.Tech (Lateral Entry) - CSE, CSE (AI&ML), CSE (Data Science), ECE. I Year : B.Tech- CSE, CSE- Data Science, CSE- AI&ML. M.Tech - CSE, MBA and MCA.**

The Eligible, Qualified and Interested Candidates are requested to attend Spot Admission under Convener Quota for Leftover / Vacant Seats for Admission into **II Year B.Tech (Lateral Entry) - CSE, CSE (AI&ML), CSE (Data Science), ECE and I Year : B.Tech- CSE, CSE- Data Science, CSE- AI&ML. M.Tech - CSE, MBA and MCA** for the Academic Year 2025-26 on **07-10-2025 at 11.00 am.**

Selected Candidates under Cat- A (Spot Admission) / Cat- B should pay the Annual Tuition Fees as Fixed by Govt. of AP Rs. 40,000/- for B.Tech, Rs.50,000/- for M.Tech and Rs.60,000/- for MBA/MCA Courses on or before 08-10-2025. **No Fees Reimbursement Scheme** is Applicable for Both Management quota and Spot Admissions.

**Note: Eligibility Criteria for Admission** into B.Tech/M.Tech/MBA/MCA as per the Guidelines of APSCHE/ Govt. of AP /JNTUK.

**Place : Jupudi**
**Date : 04-10-2025**

Sd/-
DIRECTOR- Admissions 2025-26

## ఎంపీ చిన్నిని మర్యాదపూర్వకంగా కలిసిన కొండపల్లి మున్సిపల్ చైర్మన్, కమిషనర్...



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ):** నగరంలోని గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో ఎంపీ కేశినేని శివనాథ్ ను కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, కమిషనర్ రమ్య కీర్తన, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, తదితరులు శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. కొండపల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పవిత్ర సంగమం వద్ద విజయ నర్తనం వైభవంగా జరిగి కొండపల్లి విశిష్టతను చాటి చెప్పిందని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఇకపై ప్రతి ఏటా దసరా ఉత్సవాల సందర్భంగా విజయ నర్తనం కొండపల్లి ఉత్సవాలు నిర్వహించాలని భావిస్తున్నామని, అందుకు సహకరించాలని ఎంపీని కోరారు. అనంతరం ఎంపీకి

NIMRA COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(UGC Autonomous and NAAC Accreditation)
(Minority Institution and Approved by AICTE, NAAC Accreditation & Affiliated to JNTUK)
Nimra Nagar, Jupudi, Ibrahimpatnam, Vijayawada, NTR Dt. 521456
Ph: 0866-2882010, 2881910, Fax: 2881852, Visit Us :www.nimracet.in
ADMISSION NOTIFICATION- 2025-2026 FOR MANAGEMENT QUOTA/ UNDER "B" CATEGORY in B.TECH/M.TECH/MBA/MCA
I Year - B.Tech :- CSE-18, CSE- Data Science- 09, CSE- AI&ML- 09. M.Tech- CSE-06, MBA-36 and MCA-36.
Applications can obtain from College Office/ website (www.nimracet.in) and submit the Filled in Applications for Admission into I Year : B.Tech- CSE, CSE- Data Science, CSE- AI&ML. M.Tech - CSE, MBA and MCA for the Academic Year 2025-26 to the undersigned along with Cash/ DD for Rs.200/- in favor of NIMRA EDUCATIONAL SOCIETY towards Cost of Application cum Registration on or before 06-10-2025. First Merit List: 07-10-2025 at 11.00 am.
SPOT ADMISSION NOTIFICATION – 2025-26 FOR LEFTOVER/ VACANT SEATS in II Year B.Tech (Lateral Entry) - CSE, CSE (AI&ML), CSE (Data Science), ECE. I Year : B.Tech- CSE, CSE- Data Science, CSE- AI&ML. M.Tech - CSE, MBA and MCA.
The Eligible, Qualified and Interested Candidates are requested to attend Spot Admission under Convener Quota for Leftover / Vacant Seats for Admission into II Year B.Tech (Lateral Entry) - CSE, CSE (AI&ML), CSE (Data Science), ECE and I Year : B.Tech- CSE, CSE- Data Science, CSE- AI&ML. M.Tech - CSE, MBA and MCA for the Academic Year 2025-26 on 07-10-2025 at 11.00 am.
Selected Candidates under Cat- A (Spot Admission) / Cat- B should pay the Annual Tuition Fees as Fixed by Govt. of AP Rs. 40,000/- for B.Tech, Rs.50,000/- for M.Tech and Rs.60,000/- for MBA/MCA Courses on or before 08-10-2025. No Fees Reimbursement Scheme is Applicable for Both Management quota and Spot Admissions.
Note: Eligibility Criteria for Admission into B.Tech/M.Tech/MBA/MCA as per the Guidelines of APSCHE/ Govt. of AP /JNTUK.
Place : Jupudi
Date : 04-10-2025
Sd/-
DIRECTOR- Admissions 2025-26

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 14-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942517991 | కోసూరి పి కుమార్ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942517999 | షేక్ ముజాహిత్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్